రైతులు అధైర్య పడవద్దు

మానకొండూర్ రూరల్, ఆగస్టు 24: రైతులు అధైర్యపడద్దు, సాంకేతిక కారణాల వల్లనే కొందరికి రుణమాఫీ కాలేదనీ, ఊటూర్ సంఘం ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీశ్ కుమార్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. అర్హులకు త్వర లోనే పంట రుణాలు మాఫీ అవుతాయన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 31 of 2023
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Karimnagar Branch ...Disputant
AND
Satla Viresh Chandra & Others ...Opponents
NOTICE
To,
Opponent No.4. Korvi Mallesham, S/o. Komuraiah, H.No. 6-6-67/A, Gandhi Road, Karimnagar.
Opponent No.5. Satla Shailaja, W/o. Viresh Chandra, H.No. 5-84/4, Malkapur, Karimnagar. Present R/o. H.No.10-2-615, 1st Floor, Near Venkateshwara Temple, Vidyanagar, Karimnagar.
Opponent No.6. Thaduri Ravi Kumar, S/o.Manohara Swamy, Multi Health Asst., O/o. Medical Officer, PHC., Kothapalli, Dist: Karimnagar. H.No. 7-2-284, Mankammathota, Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on **25 SEP 2024** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 37 of 2023
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited Karimnagar Branch ...Disputant
AND
Maneti Ashok Reddy & Others ...Opponents
NOTICE
To,
Opponent No.1. Maneti Ashok Reddy, S/o.Raji Reddy, H.No.5-19, S.R.College Road, Algunoor, Mdl:Thimmapur, Dist:Karimnagar. Prop:Vijaya Enterprises, Algunoor,Mdl:Thimmapur, Dist: Karimnagar.
Opponent No.2. Uppula Srinivas, S/o.Kanakaiah, Typist, O/o.S.E., K.P.C-2, L.M.D.Colony, Karimnagar. Q.No. B-66, L.M.D.Colony,Mdl:Thimmapur, Dist: Karimnagar.
Opponent No.3. Kompelli Shankar, S/o. Lachaiah, Office Subordinate, O/o.E.E., I & CAD., Divn.No.1, IFFCC, L.M.D.Colony, Karimnagar. H.No.9-7, Mahatma Nagar L.M.D.Colony, Mdl:Thimmapur, Dist:Karimnagar.
Opponent No.4. Palle Narender, S/o.Satyanarayana, H.No.10-1-78, Ramnagar, Karimnagar.
Opponent No.5. Maneti Raji Reddy, S/o.Narsimha Reddy, H.No.1-80(N), Kapuwada, Ramancha, Mdl: Chigurumamidi, Dist:Karimnagar.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on **25 SEP 2024** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

CHANGE OF NAME & DATE OF BIRTH
I, T. AJAY S/o. RAMSINGH R/o. 3-1-36, Auto Nagar, Sircilla, TG, I have changed my Name from T. AJAY S/o. RAM SINGH To TAKUR AJAY SINGH S/o. TAKUR RAM SINGH. And my Date of Birth as per SSC Records 06-01-1988, I have changed my Date of Birth from 06-01-1988 to 20-01-1987 As per my Aadhar Card & Pan Card.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బస్టాండ్‌లోకి బస్సులు రావడంలేదని ఆగ్రహం

ఫిర్యాదు చేసేందుకు కంట్రోలర్ ఆఫీసుకు వచ్చిన ప్రయాణికులు

గంగాధర, ఆగస్టు 24 : గంగాధర మండలం మధురానగర్‌లోని బస్ స్టేషన్‌లోకి బస్సులు రావడంలేదని శనివారం గంగాధర బస్టాండ్‌లో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సుల కోసం గంటల తరబడి ఎదురు చూస్తున్నా బస్సులు బస్టాండ్‌లోకి రావడం లేదని, డ్రైవర్లు చౌరస్తాలో బస్సులు ఆపి ప్రయాణికులను ఎక్కుంచుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఫిర్యాదు చేయాలని చూస్తే కంట్రోలర్ బస్టాండ్‌లో లేరని తెలిపారు. బస్సులను బస్టాండ్‌లో కాకుండా రోడ్డుపైనే నిలపడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సులను చౌరస్తాలో కాకుండా బస్సు స్టాండులో నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 15 మందికి జైలు శిక్ష

రాంనగర్, ఆగస్టు 24 :కరీంనగర్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 70 మందిని కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు శనివారం కోర్టులో హాజరు పరిచారు. వీరి లో ఐదుగురికి ఏడు రోజుల జైలు శిక్ష, పది మందికి 3 రోజుల జైలు , మొత్తం రూ, 34,000 జరిమానా విధించారు. 55 మందికి రూ. 90 ,500 జరిమానా విధించారు. ఈ ఏడాది 223 మందికి జైలు శిక్ష పడిందని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీం ఉల్లా ఖాన్ తెలిపారు.

30 మందిపై విద్యుత్ చౌర్యం కేసు

కరీంనగర్ రూరల్: ఆగస్టు 24: కరీంనగర్ మండలం బొమ్మకల్ లో ఆక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నారనే సమాచారంతో శనివారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఏడీ సంపత్‌రావు, ఏఈలు మల్లేశం, విజయ్‌కుమార్ పంచాయతీ పరిధిలో ని లక్ష్మీనగర్, ఒడ్డెర కాలనీలో పర్యటించారు. కొందరు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ వైరు ఏర్పాటు చేసి, నివాసాగృహలకు వాడుతున్నట్లు గుర్తించారు. లక్ష్మీనగర్‌లో 23 మంది, ఒడ్డెర కాలనీలో ఏడుగురిపై అక్రమంగా కరెంట్ వినియోగంపై కేసు నమోదు చేశారు.

ఎల్ ఎండీకి స్వల్ప ఇన్‌ఫ్లో

తిమ్మాపూర్,ఆగస్టు24: కరీంనగర్ కల్పతరువైన ఎల్ఎండీ డెడ్‌స్టోరేజీకి చేరుకుంటున్న పరిస్థితుల్లో ప్రజలు, రైతులు ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలో శనివారం ఉదయం శ్రీరాజరాజేశ్వర జలాశయం నుంచి అధికారులు స్వల్పంగా నీటిని విడుదల చేశారు. ఎస్సారార్ నుంచి 2వేల క్యూసెక్కులను వదలడంతో సాయంత్రం జలాలు ఎల్ ఎండీలోకి చేరుకున్నాయి. కేవలం రెండువేల క్యూసెక్కులు వదలడంతో అతిస్వల్పంగా నీళ్లు వస్తున్నాయి. 24టీఎంసీల సామర్థ్యం గల ఎల్ఎండీలో ప్రస్తుతం 5.776టీఎంసీల నీళ్లు అందుబాటులో ఉన్నాయి. కాళేశ్వరం జలాలతో జలాశయాన్ని పూర్తిమట్టం నింపాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

క్రీడాకారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, చిత్రంలో మాజీ మేయర్ రవీందర్‌సింగ్

యోగాతో ఆధ్యాత్మిక జ్ఞానం

- కలెక్టర్ పమేలా సత్పతి
- అట్టహాసంగా జిల్లాస్థాయి యోగా పోటీలు ప్రారంభం
- ఆసనాలతో అలరించిన చిన్నారులు

కొత్తపల్లి, ఆగస్టు 24: యోగా సాధనతో ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందుతుందని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీలను శనివారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మానసిక ఒత్తిళ్లు పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో యోగాసనాలతో ఉపశమనం లభిస్తుందని చెప్పారు. 30 ఏండ్ల వయస్సు వచ్చేవరకు జీవితంలో ఏమి చేయలేదో, ఏమి చేయాలో యోగా చెబుతుందన్నారు. ఖైదీల్లో సైతం మానసిక పరివర్తనకు ఈ క్రీడ దోహదం చేస్తుందన్నారు. కేవలం క్రీడలే ప్రధానంగా ఏర్పడిన కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌లో 2006 నుంచి ఇప్పటివరకు ఒక్క విద్యార్థి ఫెయిల్ కాలేదన్నారు. చిన్నారులు వేసిన యోగాసనాలు చూస్తే ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. వీరిలో ఎముకలు, కండరాలు ఉన్నాయా అనే సందేహం కలుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కు చెందిన చిన్నారులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో జాతీయస్థాయి యోగా పోటీల వేదికగా కరీంనగర్ నిలువాలని అభిలషించారు. జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ రవీందర్‌సింగ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కరీంనగర్ జిల్లాకు చాంపియన్‌గా నిలిచిన గొప్ప చరిత్ర ఉందన్నారు. 20 ఏళ్లుగా క్రీడారంగం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఘనత అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిద్ధారెడ్డిది అన్నారు. అనంతరం జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఇందులో డీఎస్‌వో శ్రీనివాస్‌గౌడ్, జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిద్ధారెడ్డి, టీ జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీ జనార్దన్‌రెడ్డి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు టీ రమేశ్‌రెడ్డి, డీఈవో ఆఫీసు సూపరింటెండెంట్ నరసింహస్వామి, జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శి వేణుగోపాల్, లెజెండ్ స్కూల్ కరస్పాండెంట్ రాజయ్య, యోగా కోచ్‌లు సంపత్‌కుమార్, కిష్టయ్య, రామకృష్ణ, మల్లేశ్వరి, అశోక్, కోటేశ్వరరావు ప్రవీణ, స్వరూప, చారి, పీఈటీలు ఆర్. నర్సయ్య, పీ శ్రీనివాస్, సత్యానంద్ ,సూర్య ప్రకాశ్, స్నేహలత, అజీముల్లా ఖాన్, ముఫాజిల్ అహ్మద్, హరి ప్రసాద్ ఉన్నారు. కాగా జిల్లా నలుమూల నుంచి 400 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాలుపంచుకున్నారు.

పీఆర్టీయూ కార్యవర్గం

రామడుగు, ఆగస్టు24: పీఆర్టీయూ టీఎస్ మండల కార్యవర్గాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ భవన్‌లో నిర్వహించిన మండలాధ్యక్షుడుగా చాడ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామిడి సత్యనారాయణరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా ఉప్పు తిరుపతి, అధ్యక్షురాలిగా శ్రీలత, కార్యదర్శిగా అరుణశ్రీ, కార్యదర్శిగా కవిత ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా కరీంనగర్ అర్బన్ అధ్యక్షుడు డీ కరుణాకర్‌రెడ్డి, పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి కే రామ్మోహన్ రావు, ముఖ్య అతిథిగా అధ్యక్షుడు ఎం తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎంజైపాల్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. వెంకటేశ్వరరావు, మండల శ్రీనివాస్‌రెడ్డి, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ, తదితరులు హాజరయ్యారు.

రేషన్ బియ్యం పట్టివేత

సైదాపూర్, ఆగస్టు24: మండలంలోని లస్మన్నపల్లిలో శనివారం 5క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని ఎస్ఐ ఆరోగ్యం తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలానికి చెందిన దీరవతు పాండు టాటా ఏస్‌లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా ఎస్ఐ సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. ప్రస్తుతం పాండు వంకాయగూడెంలో నివసిస్తున్నాడు.

వీణవంక, ఆగస్టు 24: మండలంలోని ఘన్ముక్ల గ్రామం నుంచి సుల్తానాబాద్‌కు చెందిన బోనగిరి సురేశ్ అక్రమంగా తరలిస్తున్న మూడున్నర క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. బాధ్యుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

ఎల్ఆర్ఎస్ అర్జీల పరిశీలన

శంకరపట్నం, ఆగస్టు 24: మండలంలోని 13 పంచాయతీలకు చెందిన 912 మంది ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోగా అధికారులు శనివారం క్షేత్రస్థాయి పరిశీలన జరిపారని ఎంపీడీవో కృష్ణప్రసాద్ తెలిపారు. ఎల్1 అధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ రమేశ్ ఆధ్వర్యంలో ఫీల్డ్ విజిట్ నిర్వహించారు.

ఇల్లందకుంట అగస్టు 24: మండలంలోని శ్రీరాంలపల్లి, ఇల్లందకుంట, సిరిసేడు, సీతంపేట, లక్ష్మాజీపల్లి గ్రామాల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఎంపీడీవో పుల్లయ్య పరిశీలించారు. ఇల్లందకుంటలో 28, శ్రీరాంలపల్లిలో 85, సిరిసేడులో46, సీతంపేటలో ఒక అర్జీ రాగా, శనివారం 10 దరఖాస్తులను పరిశీలించినట్లు చెప్పారు. ఇక్కడ ఎంపీవో రాజేశ్వర్‌రావు ఉన్నారు.

ఓపీఎస్ అమలు చేయాలి

కలెక్టరేట్, ఆగస్టు 24: ప్రభుత్వం అమలు చేస్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వోద్యోగుల సంఘం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. సీపీఎస్ బ్లాక్ డేలో భాగంగా శనివారం నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు రాజ్‌మహ్మద్ మాట్లాడుతూ సీపీఎస్‌తో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. సంఘం ప్రతినిధులు హబీబుద్దీన్, రాంనారాయణ, లక్ష్మణ్‌కుమార్, నయీమొద్దీన్, రాజ్‌కుమార్, రాజేందర్ పాల్గొన్నారు.

కృష్ణాష్టమి నాడు మాంసం షాపులు బంద్

కార్పొరేషన్, ఆగస్టు 24 : ఈనెల 26న శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా నగర పాలక సంస్థ పరిధిలో మటన్, చికెన్ మాంసం షాపులు బంద్ పాటించాలని నగర అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మటన్ చికెన్ సెంటర్లు మూసివేయాలని, లేదంటే చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని స్పష్టం చేశారు.

ఓటర్ల వివరాలను ఆన్‌లైన్ చేయాలి

కరీంనగర్ రూరల్: ఆగస్టు 24: గ్రామాల్లోని ఓటర్ల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎంపీడీవో సంజీవరెడ్డి ఎన్నికల సిబ్బందికి సూచించారు. శనివారం కరీంనగర్ మండల పరిషత్‌లో ప్రంచాయతీ కార్యదర్శులు, ఆంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఓటరు జాబితాలో తప్పులను సవరించాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

యోగా పోటీల్లో ఎరడపల్లి విద్యార్థుల ప్రతిభ

శంకరపట్నం, ఆగస్టు 24: మండలంలోని ఎరడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు యోగా పోటీల్లో ప్రతిభ చూపారు. శనివారం నిర్వహించిన మండలస్థాయి పోటీల్లో ఎడుగురు విద్యార్థులు సత్తా చాటి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తాం

కలెక్టరేట్, ఆగస్టు 24 : నూతన ఆర్వోఆర్ చట్టంపై జిల్లా ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు ప్రభుత్వానికి నివేదించనున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ల్యాండ్ రైట్స్ ఆఫ్ రికార్డ్స్ 2024 యాక్ట్‌పై శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, న్యాయవాదులు, అధికారులు, సామాన్యులు సైతం ఆర్వోఆర్ చట్టంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. కొంత మంది విశ్రాంత ఉద్యోగులు కొత్త చట్టంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ధరణి, భూమాత ఏదైనా అమలు చేసే అధికారుల్లో చిత్తశుద్ధి ఉన్నపుడే రైతులకు న్యాయం కలుగుతుందన్నారు. ధరణి ఎంతో ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, దానిని సక్రమంగా అమలు చేయడంలో యంత్రాంగం కనబరిచిన నిర్లక్ష్యంతోనే రైతాంగానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇవే పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. కొత్త ఆర్వోఆర్ చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని, సరిదిద్దిన అనంతరమే అమల్లోకి తేవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పథకం ఏదైనా అంతిమంగా ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, శిక్షణ కలెక్టర్ అజయ్‌యాదవ్, డీఆర్వో పవన్ కుమార్, ఆర్డీవోలు కుందారపు మహేశ్వర్, రమేశ్, సీపీవో కొమురయ్య, టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, పలు మండలాల నుంచి వచ్చిన తహసీల్దార్లు పాల్గొన్నారు.

పుట్టినరోజున కేసీఆర్ ఆశీర్వాదం

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 24:పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర నేత గాలిరాకేశ్ తన పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాం హౌస్‌లో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, నిండునూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కేసీఆర్ దీవించారని ఆయన వెల్లడించారు.

తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తో గాలి రాకేశ్

కార్పొరేటర్ శ్రమదానంతో రోడ్డు మరమ్మతు

శ్రమదానం చేస్తున్న కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్

కార్పొరేషన్, ఆగస్టు 24 : నగరంలోని మూడో డివిజన్ కిసాన్‌నగర్ ప్రాంతంలోని రోడ్డు గుంతల మయం కావడం గతంలో సీఎం ఆస్పైలియన్స్ నిధులతో అభివృద్ధి చేసేందుకు టెండర్లు నిర్వహించిన పనులు సాగడం లేదు. కాంట్రాక్టర్ ఎప్పుడు పనులు చేపడతాడో తెలియని పరిస్థితి. దీంతో గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా గణపతి మండపాల్లో కొలువు దీరనున్న వినాయక ప్రతిమలు ట్రాక్టర్లలో వ్యాన్ల లో తీసుకురావడానికి నిమజ్జనం తరలించే విషయంలో ఇబ్బందులు రాకూడదని స్థానిక కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ సొంత ఖర్చులతో పాటు దాతలు సహకారంతో శ్రమదానం చేసి రోడ్డుకు శనివారం మరమ్మతు చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు పెండ్యాల మహేశ్, మారుమూల సాంబ య్య, అనిల్, జమాన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన భూమిని కాపాడాలి

వీణవంక, ఆగస్టు 24: చల్లూరులో అన్యాక్రాంతమైన భూమిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఉన్నతాధికారులు కాపాడాలని రిటైర్డ్ టీచర్ ముదుగంటి రఘునాథ రెడ్డి కోరారు. ఈ విషయమై మూడు నెలల క్రితం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా వెంటనే మోకాపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని హుజూరాబాద్ ఆర్డీఓ, వీణవంక తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ఇప్పటి వరకు మోకాపై విచారణ చేపట్టలేదని, ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.ప్రభుత్వ పాఠశాల స్థలంలో జమ్మికుంట-కరీంనగర్ రోడ్డు పొడవునా అక్రమంగా ఆక్రమించుకొని 23 షాపులు నిర్మించుకున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెంటనే విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

హెల్మెట్ ధరించండి..ప్రాణాలను కాపాడుకోండి

మానకొండూర్ రూరల్, ఆగస్ట్ 24: హెల్మెట్ ధరించండి-ప్రాణాలను కాపాడుకోండని యువకులకు మానకొండూర్ సీఐ సదన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం కొంపపల్కలలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే దాదాపు 15 వాహనాలను సీజ్ చేశారు. కానీ ఓ వృద్ధుడు మంగపాట కనకయ్య హెల్మెట్ ధరించి వస్తుండగా ఆపి సీఐ శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామ చౌరస్తాలో యువకులకు హెల్మెట్ అవశ్యతను వివరించారు.

కనకయ్యను సన్మానిస్తున్న సీఐ సదన్‌కుమార్

కల్వల ప్రాజెక్టుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

వీణవంక, ఆగస్టు 24: శంకరపట్నం మండలంలోని కల్వల ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ పరిరక్షణ కోసం బీజేపీ మండలాధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో వీణవంక బస్టాండ్ ఆవరణలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏటా కురిసే వర్షాలకు కల్వల ప్రాజెక్టుకు గండిపడి నీరు వృథాగా పోవడంతో రైతులకు, మత్స్యకారులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కల్వల ప్రాజెక్ట్ విషయంలో తగిన చర్యలు తీసుకొని శాశ్వత మరమ్మతు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, విద్యాసాగర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సంపత్‌రావు, జిల్లా కార్యదర్శి నరసింహరాజు ఉన్నారు.

నృసింహుడి సన్నిధిలో నిత్యకల్యాణం

కల్యాణ మహోత్సవంలో వీర్ల సరోజనా ప్రభాకర్‌రావు

రామడుగు, ఆగస్టు24: మండలంలోని వెలిచాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సత్యభామ, రుక్మిణీ సమేత శ్రీ వేణుగోపాల స్వామి నిత్య కల్యాణ మహోత్సవం 5 00 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఆలయ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ వీర్ల సరోజనా ప్రభాకర్‌రావు దంపతులు స్వామివారి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా సరోజనా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ స్థానిక లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గత ఐదేండ్లుగా నిత్య కల్యాణం జరిపిస్తున్నామన్నారు. ప్రతి రోజూ ఉదయం జరిపించే కల్యాణ వేడుకల్లో ఏదో ఒక జంట తప్పకుండా పాల్గొంటారన్నారు. వేద పండితులు, మేళతాళాలు, సన్నాయి చప్పుళ్లతో కల్యాణం జరిపించడం అనవాయితీగా వస్తుందని చెప్పారు.

భవిష్యత్ అంతా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌దే

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజు

తిమ్మాపూర్,ఆగస్టు24: మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల శ్రీ చైతన్య టెక్నాలాజికల్ సైన్సెస్ కళాశాలలో వారం పాటూ నిర్వహించిన 'ఎడ్యుకేషన్ 4.0 ఫ్యూచర్ డైరెక్షన్స్ ఇన్ ఏఐ అండ్ డాటా సైన్స్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం' ముగింపు సమావేశం శనివారం సాయంత్రం కళాశాలలో నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ చైతన్య ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాదరాజు మాట్లాడారు. విద్యారంగం భవిష్యత్తు ఆర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్‌పై ఆధారపడే అవకాశం ఉంటుందన్నారు. ఏఐ సాంకేతిక విప్లవమన్నారు. శిక్షణలోని పరిజ్ఞానాన్ని విద్యార్థులకు విడమరిచి చెప్పాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత సొసైటీ చైర్మన్లకు ఘన సన్మానం

హుజూరాబాద్ టౌన్,ఆగస్టు 24: ఇటీవల జరిగిన రాష్ట్ర పద్మశాలీ ఎన్నికలకు సహకరించిన చేనేత సహకార సంఘం అధ్యక్షులను పట్టణంలో శనివారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర పద్మశాలీ సంఘం సభ్యులు. చేనేత సొసైటీ ఆవరణలో అధ్యక్షుడు ఉపేందర్, ఉపాధ్యక్షుడు యాదగిరి, నక్క వైకుంఠం, ఎలగందులకు వెంకటేశ్వర్లకు శాలువాలు కప్పి సన్మానించారు. కొక్కుల సమ్మయ్య, ఆడెపు సమ్మయ్య, దేవయ్య, బింగి రాణి, రామచంద్రం, బండి కోటేశ్వర్, మంతిని శ్రీహరి, తిరుపతి, కుడికాల సాయి, ఇప్పల పెల్లి చంద్రశేఖర్, గాలి సమ్మయ్య, పొరండ్ల రమేష్, శ్రీకాంత్, లింగమూర్తి పాల్గొన్నారు.

మొక్కలే జీవనాధారం

చొప్పదండి,ఆగస్టు2: మొక్కలే మానవాళికి జీవనాధారమని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ అన్నారు. సత్య మైక్రో క్యాపిటల్ ఫైనాన్స్ సంస్థ జోనల్ మేనేజర్ హెచ్. శ్రీనివాసులు ఆధ